విషయ సూచిక - అంతర్వాహిని.

సంపుటము - 3
సంచిక - 1

తామణి. 3/7 2242

ఇది మాసమున కొకసారి ప్రకటింపఁబడును.

రాజమహేంద్రవరము: 2160

పుటము ౩.] విజయసంవత్సర ఆషాఢమాసము. [సంచిక ౧.

6117

చింతామణి బహుమాననిర్ణయము.

చింతామణి బ[హు]మానములకొఱకు పంపఁబడిన పుస్తకములను పరిశీలించి
హుమాననిర్ణయము చేయుటకేర్పడిన మధ్యవర్తులు మువ్వురును నేకాభిప్రాయము
లవారై మొదటిబహుమానమును ఖండవిల్లి రామచంద్రుఁడుగారికిని, రెండవబహు
మానమును తల్లాప్రగడ సూర్యనారాయణ గారికిని, ఇచ్చుటకు నిశ్చయము చేసినారు.
హుమానములు పడసిన గ్రంథములలో మొదటి దానిని ఈపత్రికయందు ప్రచురిం
చుట కారంభించినాము. ఈగ్రంథము ముగిసిన [పిమ్మ]ట రెండవ గ్రంథమును
ప్రకటింతుము. ఈగ్రంథములమీఁది యభిప్రాయములను దెలుపుచు బ్రహ్మశ్రీ వావి
లాలవాసుదేవశాస్త్రిగారు వ్రాసినపద్యముల నిందుక్రిందఁ బ్రచురించుచున్నాము.—

ఉ. కూర్మిఁదెలుంగుబాస నెసకొల్పుటకై వచన ప్రబంధముల్
ధార్మిక బుద్ధిరాణ్ణయ విదగ్ధులు న్యాపతి సుబ్బరావు గా
రూర్మిన దాంతరంగిక రసోత్థముగా సమకూర్పుఁడెన్నఁ ద
న్నిర్మితికిం గడంగిన ప్రణేతల వాక్యనిబంధనంబులన్
ధర్మపరీవిలాసక్కృతి తథ్యముగాఁ దగెనగ్రపూజకున్

క. రెండవ బహుమతికిం దగి। యుండును సౌ జీవరాయ పురుషచరితంబుం
గొండాడఁ జొనుపుచున్నది। చండవిధంబున వివేకచంద్రోదయమై.

తే. మొదటి తడవ గనుక మూడవకృతికిని। ధనమిడ లెవ్వరేని తగినపూజ
చేయు మేలటంచుఁ జెప్పి మన్ననగోరు। వావిలాల వాసుదేవశాస్త్రి.

SECOND YEAR'S CHINTAMANI PRIZES.

For the encouragement of Telugu authors, w[e] offer two
[p]rizes in cash, called "Chintamani Prizes" t[he] first of Rs125
[a]nd the second of Rs75 for the best T[...] Telugu novelette under
[t]he following conditions.

(1) It should not be le[...]ss than 50 printed pages Octavo

i. e., about six forms of

(2) It should be written legibl[illegible] only. The plot should be interesting [illegible] and the style simple and flowing.

(3) It should reach the Editor of the Chintamani no[t] later than the 1st March 1894.

(4) Competitors should not write their name on th[e] manuscript but should note on the top some identi[-] fying mark which should be explained in a covering letter giving their full address and agreeing to the conditions herein laid down.

(5) The results will, as far as practicable, be declared by the end of March and published in the Chintamani.

(6) The works for which prizes will be awarded, will become the property of the Chintamani, and the profits if any, realized by the sale of the books, will be utilized towards encouraging Telugu authors. All other manuscripts will be returned to the parties.

రెండవ సంవత్సరపు చింతామణి బహుమానములు.

తెలుఁగుభాష నభివృద్ధిచేయుటకును తద్గ్రంథకర్తలకు ప్రోత్సాహము కలిగించుటకును 'చింతామణి బహుమానము'లని రెంటిని ద్రవ్యరూపమున నేర్పరచినారము. అందు మొదటి బహుమానమును బడసినవారికి నూటయిరువదియైదు రూప్యంబులును రెండవబహుమానమునకు డెబ్బదియైదురూప్యంబులు నియ్యఁబడును. ఈబహుమానంబుల నందఁబ్రయత్నించువారీక్రిందినిబంధనలకొడంబడి యొక 'వచన ప్రబంధము'ను వ్రాసియంపవలెను.

1. ప్రబంధము (Novelette) ముద్రితమయినప్పుడు చింతామణి పుటలవంటి 50 పుటలకు తక్కువ కాకుండవలెను.
2. ప్రబంధమును వ్రాయునప్పుడు స్ఫుటముగు విడియక్షరములతో కాకితమున కొకప్రక్కను మాత్రమే వ్రాసియంపవలెను. గ్రంథముయొక్క మూలకథ హృదయరంజకముగను స్వభావ విరుద్ధముగాకయు సులభశైలిగనుండవలెను.
3. ఆగ్రంథము చింతామణి పత్రికాధిపతిగారికి 1894 సం॥ మార్చి నెల 1 వ తేదికి లోపుగఁ జేరవలయును.

4. [torn] నామంబులను గ్రంథముపయిని వ్రాయక యేబడ[torn] రెయి[torn]ము నాగ్రంథముయొక్క మొదటి పుటపయినుండి, దానిని తెలియఁజేయుటకుఁగాను వేరొకయుత్తరమును వ్రాసి, అందు తమ నామంబులనుపయినిబంధనల కొడంబడుచుఁదాము పంపిన గ్రంథనామమును దమ చిరునామాయును వ్రాసియంపవలెను.

5. పంపఁబడిన గ్రంథములలో హృద్యములగు వానిని రెంటినిగొని తత్ఫలితము నుసాధ్యమయినంత వఱకు మార్చినెల చింతామణి పత్రికలో ప్రచురింతుము.

6. బహుమానము లియ్యఁబడిన గ్రంథములు చింతామణి సొత్తగును, వానినచ్చు వేయించి విక్రయించుటచే వచ్చులాభ మీదయినవుండినదద్గ్రంథకర్తలను ప్రోత్సాహ పరచుటకయి వినియోగింపఁబడును. బహుమానములు పడయని గ్రంథములు మరల వానికర్తల కంపఁబడును.

కృ తి వి మ ర్శ న ము.

1. ధ్రువచరిత్రము. యక్షగానము. వరగంటి శేషగిరిదాసు పంతులుగారి ప్రణీతము.

2. వికటవాదిచరిత్రమను దండధర విలాసము. యక్షగానము. వరగంటి శేషగిరిదాసు పుత్రులు నెల్లూరు నివాసులు వేంకటరమణదాసు పంతులుగారి ప్రణీతము.

3. ఉత్పల చంపక వృత్తమాలికా రాఘవశతకము—వరగంటి వేంకటరమణదాసు పంతులుగారి ప్రణీతము— రోజుఖుర్దు తిరుమలరావుగారిచే ప్రకటింపఁబడినది.

ఈమూడు పొత్తములును భక్తిరస ప్రధానములయినవి. అక్కడక్కడ గ్రామ్య పదములున్నను, కవితాధార బాగుగనున్నది. మృదుమధురశైలితో వ్రాయఁబడినవి. వేంకటరమణదాసు పంతులుగారి శైలిని కనపర్చుటకు వారి శతకములోనుండి రెండుపద్యముల నీక్రింద నుదాహరించుచున్నాము.—

ఉ. భారమునోఁచెనయ్య, భవబాధల కోర్వఁగఁజాలనయ్య, సం
సారపయోధినీదుటకు శక్యముటయ్య, కృపాంబురాశివై
పారములేని దుఃఖములు పాయఁగఁజేయఁగదయ్య మ్రొక్కెదన్
నేరములెన్నినన్ నిలువనేర్తురె దేవతలైన రాఘవా. ౧౬.

చ. జరిగెడు కాలమందు కనుసన్నలనా నెటువంటి కార్యముల్
పరువుకు హానియైన తలఁబల్కరు బ్రహ్మకునైన నెవ్వరున్
స్థిరమని నమ్మరాదు బహుశీఘ్రముగా సిరివచ్చుఁబోవు నీ
కరుణగలంత కాలమును గాంచనవమా శిలయైన రాఘవా.

ఏలూరిలో ప్రకటింపఁబడుచున్న ఈ ... ము
కొంతకాలమునుండి వచ్చుచున్నవి.

౧. లావర్తమాని— పక్షపత్రిక. పుస్తకరూపమున సత్తిరాజు సీతారామ[య్య]గారిచే ఏలూరులోఁ బ్రచురింపఁబడుచున్నది. సంవత్సరపుచందా అయిదురూపాయలు. ఇందు క్రిమినల్ సివిల్ సంబంధమయిన తీర్పులు, ఫాండుఆక్టు, ఇతరవ్యవహార సంబంధమయిన యంశములు, ప్రచురింపఁబడుచున్నవి. ఎవరిస్వాతంత్ర్యములును హక్కులును వారికి తెలిసినఁగాని ధైర్యస్థైర్యములు కలుగవు. అధికారులకు భయపడుటకు ముఖ్యమయిన కారణము అజ్ఞానము—అట్టిఅజ్ఞానమును పోఁగొట్టుటకు కొంతవరకీపత్రిక సహకారి. దీనిని చిరాయువునుగాఁజేసి ప్రతిగ్రామమువారు తెప్పించుకొందురని నమ్ముచున్నాము.

౨. దేశోపకారి:—నాలుగుపుటలుగల వారపత్రిక. ఏలూరు. సంవత్సరమునకు చందా అంచెకూలితోడ రు ౧-౮-౦. దీనిని కూడ సత్తిరాజు సీతారామయ్యగారు ప్రకటించుచున్నారు. పండితపామరులకు హృద్యమగునటుల సమస్యలు, శ్లోకములు చమత్కారపద్యములు, ఉపన్యాసములు, మొదలగువానితోఁగూడ వృత్తాంతములు మొదలగునవి ప్రచురించుచు పత్రిక వెలువడుచున్నది. ఇట్టి తెలుఁగు వార్తాపత్రికలకు విశేషజనులుచందాదారులుగా చేరినఁగానివాని పొట్టు అరిపోసికొనుటయే దుర్లభము

3. జ్ఞానోదయము:—ఎనిమిది పుటలుగల పక్షపత్రిక. ఏలూరు:—అంచెకూలితోడ సంవత్సరపు చందా రు ౨-౮-౦.

ఈవార్తాపత్రిక మ-రా-రా. దాసు శ్రీరాములు పంతులుగారి కొమాళ్ళగు దాసు కేశవరావు పంతులుగారిచే ఏలూరులో ప్రచురింపఁబడుచున్నది—ఇందు జనోపయుక్తములయిన యంశములను, తెలిసికొనఁదగిన వృత్తాంతములను, ఎరిసలక్షణమయిన సులభశైలిలో ప్రకటించుచున్నారు. ఇందుఁ బ్రచురింపఁబడుచున్న కృషిశాస్త్రవిషయములు, వాణిజ్యవిషయములు, రాజ్యాంగవిషయములు, స్వస్థానవిషయములు మొదలగునవి శ్లాఘాపాత్రములుగానున్నవి. దీని గుణము ఒకపత్రికచదివిన తెలియును. ఈపత్రికను ప్రతిగ్రామమువారును తెప్పించి చదివెదరని నమ్ముచున్నాము ఇదివిశేషశ్రద్ధతో ననేకవార్తాపత్రికలు గ్రంథములు చూచి వ్రాయఁబడుచున్నది. దీనినామము సార్థకము. ఇపుడుండిన పూనికతో జ్ఞానోదయమును వృద్ధిచేయుచు పత్రికాధిపతులు చిరకాలము నడుపుదురనినమ్ముచున్నాము.

నములు.

పూర్వము మనదేశము నేలిన స్వదేశప్రభువులను గురించినవిగాని యప్పటి ప్రజల స్థితిగతులను తెలుపునవిగాని చరిత్రము లిప్పుడేమియు లేవు. ఆయారాజులకు కృతియియ్యఁబడిన గ్రంథములలో కృతినాయకుల వంశములు కొంతవరకు వర్ణింపఁబడినవిగాని యారాజుల కాలనిర్ణయముగాని వారుచేసిన కార్యములుగాని సవిస్తరముగాఁ జెప్పఁబడియుండలేదు. ఏయేదేశము నేయేకాలమందు ఏయేప్రభువు పరిపాలించినాఁడో తెలిసికొనవలెనన్న యెడల నందుకాయారాజులకాలమందు పుట్టిన శాసనములే ముఖ్యాధారములుగా నున్నవి. శాసనములలో కొన్ని రాగిపటములమీఁదను కొన్ని శిలలమీఁదను వ్రాయఁబడియున్నవి. రాగిశాసనములు కొన్ని అక్కడక్కడ గృహస్థులయిండ్లలో నున్నవి. కొన్ని భూస్థాపితములైయుండి యిండ్లు కట్టుకొనుటకు పునాదులు త్రవ్వినప్పుడుగాని, పొలములు దున్నినప్పుడుగాని కనఁబడినవి. కనఁబడనవి యింక నెన్ని యెక్కడనున్నది చెప్పుటకు శక్యముగాదు. శిలాశాసనములు తరుచుగా దేవాలయములలోను కోటలలోను ఉండును. ఇట్టి శాసనములు దక్షిణహిందూస్థానమం దెక్కడ నేవియున్నది విమర్శించుటకు ౧౮౮౧ సంవత్సరములో చెన్నపట్టణపు దొరతనమువా రిప్పుడు బళ్లారికలెక్టరుగానున్న రాబర్టు స్యూయల్‌దొరవారిని నియమించిరి. ఆయామండలముల కలెక్టర్ల మూలముగా నాయన చాలదూరము పరిశీలించి తమకు తెలిసినంతవరకు ప్రసిడెన్సీలోనుండు శాసనముల లిస్టునొకదానిని ప్రచురించుటయేకాక వానినిఁబట్టి దక్షిణ హిందూస్థానములో నప్పుడప్పుడు రాజ్యముచేసిన రాజులనుగురించి సంగ్రహముగా నొకయుపన్యాసము వ్రాసియున్నారు. కాని యీచరిత్రము సమగ్రముకాదు. ఇటీవల స్యూయలుగారు కనిపెట్టిన శాసనములను పరిశీలించి ప్రచురించుటకు నొకశాసనశోధకుని (Epigraphist) గవర్నమెంటువారు ఏర్పరచియున్నారు. ఆయన దక్షిణమండలములలో స్వల్పసంఖ్యగల శాసనములను మాత్రమే నేటివరకు నచ్చువేయించియున్నారు. ఒక్కఁడే శాసనముల నన్నిటిని పరిశీలించి ప్రచురించవలెనన్నచో బహుకాలము పట్టునుగనుక ఆయనకుతోడుగా దేశస్థులును ఈవిషయములో పనిచేసిన బాగుగనుండును.

ఇదివరలో ప్రచురముకానట్టియు నాకులభించినట్టియు కొన్నిశాసనముల నీ క్రిందఁ బొందుపరచినాను. వీనిలో మొదటిది తామ్రశాసనము. సుమారు ముప్పది సంవత్సరముల క్రిందట గోదావరిజిల్లా, అమలాపురము తాలూకాలోని తొత్తరమూడి

గ్రామములో నొకగృహస్థుని నివేశనస్థలములో [illegible] మిట
దొరకినది. ఇది జనకట్టిన మూడు రాగిరేకులమీద [illegible] వైపులను వ్రాయఁబడి యున్నది. ఎడమచివరను రంధ్రములుండి వానిలోనుండి యొక రాగికంకణ గ్రుచ్చఁబడియున్నది. కంకణముమీఁదను నందివిగ్రహము కలదు. భాష సంస్కృతమ లిపి తెలుఁగు. ఈలిపికిని ఇప్పుడు వాడుకలలోనున్న తెలుఁగులిపికిని భేదము కొన్ని గలవు. కొంచెము పరిశ్రమ చేసినపిదప యవి సుగ్రాహ్యములగును. ఈశాసనములో శాలివాహన శకము ౧౩౩౩వ సంవత్సరమగు ఖరనామసంవత్స కార్తిక శు ౧౫ నాడు అప్పుడు రాజమహేంద్రవరము నేలుచుండిన కాటయ వేమారెడ్డి తనభార్యయగు మల్లమ్మ పేరుపెట్టి కోనసీమలో వృద్ధగౌతమీ తీరమం ముక్తీశ్వరసన్నిధానములో మల్లవరమను నొకయగ్రహారమును చేసి కాశ్యపగోత్రుడును, అప్పయార్యుని మనుమఁడును, ఆహోబలుని కొడుకును, నిత్యాన్నప్రదతయు నగు నృసింహశాస్త్రిల కిచ్చినట్లు కనఁబడుచున్నది.

ఈ మల్లవరగ్రామము మొదటినుండి బేచిరాకుగానున్నను సర్కారు లెక్కలలో ప్రత్యేకగ్రామముగా వ్రాయబడుచువచ్చి సుమారు ముప్పది సంవత్సరముల క్రిందట జరిగిన "సర్వే"లో అములాపురము తాలూకాలోని తొత్తరమూడి గ్రామములో కలిపివేయఁబడినది. ఇప్పటికి నా గ్రామములో మల్లవరపు పొలములని వాడుక కలదు. ఈపొలములన్నియు కాశ్యపగోత్రులగు కప్పగంతులవారివిగా నున్నవి. మల్లవరము ప్రత్యేకగ్రామముగా నుండుకాలములో నాయూరి మిరాశీ యుద్యోగము అన్నియు కప్పగంతులవారి కుటుంబములో నుండునవి. దీనిఁబట్టి యిప్పటి మండూకప్లుతమువారు మొదటి యగ్రహారీకుఁడగు నృసింహశాస్త్రి వంశములోనివారని యూహింపవచ్చును.

ఈశాసనమునుబట్టి కొండపీటిరాజులలో నొకఁడగు వేమారెడ్డికి అనపోతరెడ్డి, అనవేమరెడ్డియను నిద్దరుకొడుకులనియు అనపోతరెడ్డికి కుమారగిరి వేమారెడ్డి కుమారుఁడనియు ఈకుమారగిరి వేమారెడ్డి రాజ్యమునకు వచ్చినపిదప తనతోఁబుట్టువు పెనిమిటియు మంత్రియునైన కాటయవేమారెడ్డికి రాజమహేంద్రవరపు రాజ్యము బహుమతి చేసినట్లును కనఁబడుచున్నది. శాలివాహనశకము ౧౩౩౩వ సంవత్సరములో కుమారగిరి వేమారెడ్డి కొండపీడులో రాజ్యము చేయుచున్నట్లు స్యూయలుగారి శాసనపుస్తకములో చెప్పఁబడియున్నది. ఈసంగతియే ఈనడుమ గోదావరి జిల్లా కలెక్టరువారు గవర్నమెంటు శాసన పరిశోధకునకు పంపించిన "ఇమ్మిడిలంక" శాసనమువలన సూచింపఁబడుచున్నది. ఇమ్మిడిలంక శాసనములో శాలివా

...న ... ...ప్పుడు కొండవీడులో రాజ్యము చేయుచున్న
...న వేమారెడ్డి ఇమ్మ... ...ములాపురము తాలూకాలో వానపల్లి గ్రామ
సమీపమందు ఇమ్మిడీలంకయను నొకయగ్రహారము చేసియిచ్చినట్లు చెప్పఁబడి యు
...ది. ఈరెంటినిఁబట్టిచూడఁగా రాజమహేంద్రవరపురాజ్యము కొండవీడు రాజ్య
...నుండి శాలివాహనశకము ౧౩౩౦వ సంవత్సరముతరువాత విడిపోయినట్లు స్పష్ట
...మగుచున్నది. దీనికిని ఈవిషయముయి తన యాంధ్రకవిజీవితములలో బ్రహ్మశ్రీ
...దుకూరి వీరేశలింగముగారు వ్రాసినదానికిని భేదముకనఁబడుచున్నది.

ఇమ్మిడీలంక శాసనములో అనవోతవేమారెడ్డి తండ్రియైన వేమారెడ్డి తండ్రి
...లయవేమారెడ్డి యయినట్లు వ్రాయఁబడియున్నది.

మల్లవరపుశాసనములోను ఇమ్మిడీలంకశాసనములోను ప్రోలయవేముని కొడుకు
వేమారెడ్డి శ్రీశైలములో పాతాళగంగకు సోపానములు కట్టించినట్లు చెప్పఁబడి
...యున్నది. ఈసోపానములు మరియొకరిచే కట్టించఁబడినట్లు కర్నూలుజిల్లా మ్యాన్యు
...యల్ లో నరహరిసెట్టి గోపాలకృష్ణమ్మసెట్టిగారు వ్రాసినవ్రాతయొక్క సత్యాసత్యము
...లు విచారణీయములు. మల్లవరమునకు శిరోనఁగిన మల్లమ్మగారె రాజమహేంద్రవర
...ములో మార్కండేయుని యాలయము కట్టించినట్లు మల్లవరముశాసనములో వ్రాయఁ
...బడినది. దీని కనుగుణముగా సంవత్సరము వేసి యొకశాసనము మార్కండేయా
...లయములోనున్నదని స్యూయలుగారు వ్రాసినారుగాని ఆశాసనమును నేను చూడ
లేదు.

౨, ౩, ౪ శాసనములు అనంతపురము జిల్లాలోని గుత్తిలోనుండు కొండకోటలో
...లలమీఁద వ్రాయఁబడియున్నవి. ఈకోట కృష్ణదేవరాయల కాలమందు మొదట
...కట్టఁబడినట్లును విజయనగరము సంస్థానము అంతరించిన కొంతకాలమునకు వచ్చిన
...మురారిరావు అను మహారాష్ట్ర ప్రభువుల కాలమందు బలపరచఁబడినట్లును,
...క్రీస్తుశకము ౧౭౭౫వ సంవత్సరములో తొమ్మిదిమాసములు ముట్టడివేసి మహిసూరు
...సూరుఁడు హయిదరాలిని పట్టుకొనినట్లును, మూడవ మహిసూరుయుద్ధము ముగిసిన
...పిదప టిప్పుసుల్తాను నుండి తాము జయించినదేశమును బ్రిటీషు దొరతనమువారు,
మహారాష్ట్రప్రభువులు, హయిదరాబాదు నైజాము, పంచుకొనుటలో కోటతోఁ
గూడ ఈదేశము నైజామునకు వచ్చినట్లును, ౧౮౦౦ సంవత్సరములో నైజాము
వలన బ్రిటీషుదొరతనమువారి కియ్యఁబడినట్లును కెల్సాలుదొరవారు వ్రాసిన బల్లారి
మ్యాన్యుయలులో చెప్పఁబడియున్నది. ఈకోట గుత్తికి పూర్వభాగమందుండు నా
...లుగు కొండలు కలిపి కట్టఁబడినది. రాతితోను, సున్నముతోను, ఇటుకతోను కట్టఁ

బడిన కోటగోడ యిప్పటికిని అచ్ఛిద్రము ... న్నలతి రూపాయలు పట్టియుండునో యిప్పుడు చెప్పట ... య్యుకాదు. గుత్తి గ్రామములో సుమారు సగము కోటయావరణలో చేరియున్నది. కోటలో చేరిన నాలు కొండలలో నొకటి భూమిమీఁద సుమారు వేయి అడుగులెత్తుగా నున్న దీనిమీఁదనె రాజనగరులును, సేనానివాసములును కట్టఁబడినవి. అవి యిప్పు పాడుపడియున్నవి. కోటవెలుపలనుండి కొండమీఁది నగరునకు పోవుదారిలో నాలుగు ద్వారములున్నవి. వానిలో నెనిమిదవ ద్వారమందు శిలామంటపము కల ఈమంటపములో నెడమవయిపున నొక స్తంభముమీఁద రెండవశాసనమును, కు వయిపున మరియొక స్తంభమున మూడవశాసనమును చెక్కఁబడియున్నవి. నాలుగ శాసనము దుర్గముయొక్క శిఖరమందు దక్షిణభాగమున బట్టబయల చెక్కఁబ యున్నది. రెండవశాసనములో రామదేవరాయలవారు రాజ్యము చేయుచున్న కా ములో ప్రభవసంవత్సర ఫాల్గుణమాసమందు బిరివోలి తిరువేంగళనాథ రాజగా నారాయణయను నొకనికి గుత్తికి సమీపమందున్న తురుకపల్లెయను గ్రామము దానము చేసినట్లున్నది. తురుకపల్లెయను గ్రామము నేటికిని కలదుగాని యుదియ హారముగా జరుగుటలేదు. శాలివాహనశకము ౧౬వ శతాబ్దములో ప్రభవ సం త్సరమునకు సరియయిన ౧౫౫౦వ సంవత్సరమువరకు రామదేవరాయలు రాజ్యమ చేసినట్లు స్యూయలుగారి పుస్తకములో వ్రాయఁబడియున్నది. ఈరామదేవరాయ కృష్ణదేవరాయల కల్లుఁడని చెప్పుదురు.

మూడవశాసనములో కొన్నిభాగములు స్పష్టముగా తెలిసిన వానినిఁబట్టి చూడఁగా శ్రీరంగరాయుల కాలములో స్వభానుసంవత్సర ఆశ్వయుజశుద్ధ పౌర్ణమి నాడు గుత్తిచెరువుక్రిందను తిరుమలరాయ సముద్రమను చెరువుక్రిందనున్న కొన్ని పల్లపుభూములు ఒకరికి దానమియ్యఁబడినట్లు కనఁబడుచున్నవి. స్వభానుసం త్సరమునకు సరియగు శాలివాహన శకము ౧౫౦౫వ సంవత్సరములో శ్రీరం రాయలు రాజ్యము చేసినట్లు స్యూయలుగారు కనిపెట్టిన మరికొన్ని శాసనములలో చెప్పఁబడియున్నది. ఈశాసనములు స్యూయలుగారి పుస్తకములలో సూచింప బడియుండలేదు. నాలుగవశాసనము సంస్కృతభాషలో వ్రాయఁబడియున్నది లిపి తెనుఁగు. దీనిలో గుత్తికోట బుక్కరాయల రాజ్యములోనిదని వ్రాయఁబడినది ఈబుక్కరాయలు కర్నాటరాజ్యము ప్రథమములో స్థాపించిన బుక్కరాయలు కాదని యు, నిటీవల కృష్ణదేవరాయల కాలములో గుత్తిదేశమును పాలించిన యొక సా మంతరాజనియు స్యూయలుగారభిప్రాయపడుచున్నారు. (సశేషము.)

జయంతి-రామయ్య

శాసనములు. (౮౦-పుట శేషము.)

శ్రీ మహారాజాధిరాజ రాజపరమేశ్వర శ్రీవీరప్రతాప రామదేవ రాయలయ్య
ు రాజ్యంశేయుచుండగాను ప్రభవసంవత్సర ఫాల్గుణమాసాన గుత్తికి చేరేతురక
గ్రామమున విరవాలి తిరువేంగళనాథరాజులయ్యవారు జాతికర్త నారాయణు
సపోసి యిస్తిమిగనుక మీకు పుత్రపౌత్రపారంపర్యం అనుభవించి సుఖానబ్రతికేది.
యిచ్చినధర్మశాసనం శ్రీరామా!

(౩)

శుభమస్తు స్వభానుసంవత్సర ఆశ్వజ శు ౧౫ లు శ్రీమహారాజాధిరాజ రాజపర
శ్వర శ్రీవీరప్రతాప శ్రీరంగరాయలుగారు హడపవేంగళేశ్వనిరూపం గుత్తికర్ణం
్నాలుగు మాగాణి మహారాచతంత్రున్ను గుత్తిచెరువు క్రింది తిరుమలరాయ సము
కింది మాన్యాలున్ను చిల్లరమాన్యాలు మహారాచతంత్ర స్వామ్యాలుఅన్నిన్ని జాత్తి
క.

* * * * *

ఇఅన్ని వాపిసీయిదిపి యిస్తిమి పుత్రపౌత్ర పారంపర్యాయం అనుభవించేది. ఆ
వాత

* * * * *

(౪)

దుర్గాణాం సార్వభౌమో ధరణీతల మహారాజ్యచక్రస్యనాభిః శ్రీబుక్కక్షోణి
భర్తు జగదవన ప్రతిష్ఠామహాశ్చర్యం శరస్యలక్ష్మినాథస్య సంనిగ్ధరు చరణచణో్ద్గణా
త్తు* * అంభు ప్రాచీనఃపాంచజం * * జయతి గిరివరో గుత్తి దుర్గాభిః॥

(౫)

శ్రీమస్తు రంగశిరశ్చుంబిచంద్ర చామర చారవ త్రైలోక్య నగరు రంభ
రాలా స్తంభాయశంభవే। రక్షార్థం జగతాం భూయాశ్ఛయాషు ద్విరదాననపాదః
డావిధాయస్యపల్లలంతి శయోదయః। నమస్తస్మై వరాహాయ యద్వంద్రనాశ
ార్ధని సప్తద్వీపవతి పృథ్వీనిలాబ్జ శ్రీరథశ్యాత్ వీరనరసింహ నృపకరకలిత పయో
ాత సర్వదా విబుధైః ప్రాప్యంతే శ్వహాయ గజమణి గణకల్ప ద్రుమకామ ధేనావ
్యైః యద్యశో వారిధారా * * ఘూర్ణ బ్రహ్మాండకోటయః శావోభవంతశ్యా
రనగసింహా విరాజత్॥

వీరనరసింహ్మ ఖడ్గలతికాశ్యామాయతా విభ్రమైక కైవాఖిల భూభృతాం
లవతాం ప్రాణైశ్వ శిదీపాంకం నస్వేద వివర్ణతా ప్రళయాపశ్యక్షాత్మ భాయక.
ాపాస్త హృదయంగ మైవకురితే సహను రక్తాస్య హాయద్యశః పుండరీకపరాన

త్వము పాగమార్ బ్రహ్మార్ రాసనుఖసూయూత్యాశ్వతిమ్మ మహీపతికి శుభమస్తు!

స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహన శకవర్షంబులు ౧౪౩౧ జాదిల
నెజ శుక్లసంవత్సర వైశాఖశుద్ధ ౧౫ శుక్రవారానను శ్రీమత్ మహారాజాధిర
రాజపరమేశ్వర శ్రీవీరప్రతాప శ్రీవీరనరసింహ్వారాయ మహారాయలు విజయన
మందు పృథివిరాజ్యం సేస్తున్నుండగాను తత్పాద పద్మారాధకులయిన శ్రీమన్మ
ప్రధాన సాళువతిమ్మయ్యంగారు గుత్తిరాజ్యంలోను పెన్నబడి తాడిపరతి రామేశ
దేవరకు దంశంబెట్టి సమర్పించిన గ్రామభూదాన ధర్మశాసన క్రమమేదన్నను.
మన్మ మహారాజాధిరాజ రాజపరమేశ్వర శ్రీ వీరనరసింహ్వ మహారాయలు పాలి
మాకు నాయంకరమయి చెల్లెడి గుత్తిరాజ్యంలోని పెన్నబడి స్థలంలోను నెలదలపా
అనెడు గ్రామానకు వీరనరసింహ్వాపురమనే ప్రతినామము పెట్టి ఆవీరనరసింహరా
మహారాయలకు పుణ్యంగాను యీదేవునికి చేమ భోగమంటపమున్ను కట్టిం
గోపురప్రాకారాది నిర్మాణమున్ను సేయించుచూ ఆదేవునికి పూజనైవేద్య అంగరం
వైభవాలు నడిచే అందుకు యీగ్రామంత దాతిధిని మహావైశుపుణ్యకాలమందు స
రణ్యోదక దానధారా పూర్వకముగాను ధారపోసి యిస్తిమిగాన యీగ్రామా
గల చతుస్సీమల లోపల గృహారామక్షేత్రనిధి నిక్షేపజల పాషాణ అక్షీణ అగా
మదనాదులు అనేటి అష్టభోగ తేజస్స్వామ్య సహితముగాను యీగ్రామం తా
పరతి రామేశ్వరదేవునికి పూజనైవేద్య అంగరంగా వైభవాలకు ఆచంద్రార
స్థాయిగాను ఆచఋక పారంపర్యమున్నూ సర్వమాన్యముగాను చెల్లగలది.
మేముమాభక్తిం సమర్పించిన గ్రామధర్మశాసనము॥

స్వదత్తాద్విగుణంపుణ్యం ❋ ❋ ❋ ❋ (౧)
దానపాలనయోర్మధ్యే ❋ ❋ ❋ ❋ (౨)
స్వదత్తాం పరదత్తాంవా ❋ ❋ ❋ ❋ (౩)

తటాకానాం సహస్రాణి అశ్వమేధశతైవచ గవాంకోటి ప్రదానేన భూ
హర్తా వినశ్యతి॥ ౪।

సామాన్యోయం ❋ ❋ ❋ ❋ ❋ (౫)

(౬)

స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహనశకవరుషంబులు ౧౪౩౫ అగు నెజ శ్రీము
సంవత్సర మాఘ బ ౩౦ లు శ్రీమతు తాటిపతు రామయ్య దేవునికి కౌండిన్యగోత్ర
ఆపస్తంబసూత్ర యదధ్యాలయిన రాచి రాజయగారి కొమారుడు సాళువ గో
డయ్యగారు దంశంసమర్పించి యిచ్చిన భూదాన ధర్మశాసన క్రమమేదన్నమా కృ

...మదేవ మహారాయలు పృథివిరాజ్యంచేస్తుండి మాకు నాయంకరానకు పాలించిన ...త్తిసీమలోని పెనకలపాడు ఇగడూరి పొలమేరను గదిలివ్మపురం గ్రామానను ...తిథి శివరాత్రి పుణ్యకాలమందు విజయనగరం విరూపాక్ష దేవునిసన్నిధిని తుంగ ...నా తీరానను సహిరణ్యోదక దానధారా పూర్వకంబుగాను ధారపోసియిచ్చిన ...టిచేసు ఖ ౧ అక్షరాలా పుట్యెడుచేను రామయదేవుని అమృతపడికిన్ త్రివాచాను ...రపోసి ఇస్తిమి ఆక్షేత్రానకు చెల్లెచెతుస్సీమలోను గాంగలనిధి నిక్షేపజల పాషాణ ...ణ ఆగామి సిద్ధసాధ్యములనెడు అష్టభోగతేజ స్వామ్యములను అనుభవించుమని ...మయదేవునికి అమృతపడికు ఇస్తిమి ఆర్చకపారంపర్యంగాను ఆచంద్రార్క స్థాయి ...ను అనుభవించుమని రామయ దేవునికి త్రివాచాను యిచ్చినభూదానధర్మశాసనం। ...దత్తా ద్విగుణం * * * * భవేత్॥

(౭)

శుభ మస్తు.

శ్రీమత్తుంగ శిరశ్చుంబి చంద్రచామర చారవ త్రైలోక్య నగరారంభ మూలా ...ధాయశంభవే। స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహన శకవర్షంబులు ౧౪౫౭ ...సేటి ఖరనామసంవత్సర చైత్రశు ౧౫ ఆ॥ శ్రీమన్మహారాజాధిరాజ రాజపరమే ...ర శ్రీవీరప్రతాప శ్రీ అచ్యుతదేవ మహారాయలు విజయనగరమందు పృథివీ రాజ్యం ...స్తున్నా వుండంగాను శ్రీమన్మహామండలేశ్వర అనివారణసింహరావు శ్రీనాధరాజ ...మరాజు కుమారుడు సింగరయ్యంగారు గుత్తిరాజ్యంలోని పెన్నబడి తాడిపరతి ...మేశ్వరదేవునికి దండము సమర్పించి ఇచ్చిన భూదాన ధర్మశాసనక్రమ మేదననూ. ...మన్మహారాజాధిరాజ రాజపరమేశ్వర శ్రీవీరప్రతాప శ్రీ అచ్యుతదేవరాయ మహా ...రాయలు మాకు నాయంకరానకు శాసింస్తేను చెల్లివచ్చె గుత్తిరాజ్యంలోని పెన్నబడి ...పళంలోని తాడిపరతను ఆరామేశ్వరదేవునికి దధ్యన్న అవసరానకు కాడారంభం ...లపొలం కొలపాటిచేను ఖ ౭ అక్షరాల కొలపాటి నాలుగుపుట్లు వెలచేనుకా యీ ...దాతిథి సోమగ్రహణ పుణ్యకాలమందు సహిరణ్యోదక దానధార పూర్వకంబుగాను ...రపోసి యిస్తిమిగాన యీక్షేత్రం అష్టభోగ తేజస్స్వామ్యతలు సహితంగాను సర్వ ...మాన్యం యీ అచ్యుతదేవమహారాయలకు పుణ్యంగాను రామేశ్వరదేవునికి దధ్యన్న ...వసరం ఆచంద్రార్కస్థాయిగాను అర్చక పారంపర్యమునకా చెల్లంగలది. అని ...మము మాభక్తినిసమర్పించి యిప్పించిన భూదానధర్మశాసనము. స్వదత్తా * * ౧॥ ...నపాలన * * ౨॥ స్వదత్తాం పరదత్తాంవా * * ౩॥ శ్రీరామేశ్వరునిదేగతి. విరూపాక్షుదేగతి.

(౮)

శుభమస్తు. స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహన శకవర్షంబులు ౧౪౬౩
నేటి ప్లవసంవత్సర ఆశ్వయుజ శు ౧౧ లు శ్రీమద్రాజాధిరాజ రాజపరమేశ్వర
ప్రతాప శ్రీ అచ్యుతరాయదేవ మహారాయలు శ్రీమన్మహామండలేశ్వర * *
పాలించిన గుత్తి పెన్నబడిశీమలోని * * * మహారాచగులు సర్వమాన్యం
చేసి * * పెద్దతిరుమల రాజుగారికి పుణ్యంగాను * * విరూపాక్ష * *
నిన్ని తాడిపత్రి రామేశ్వరుని * * యిగడూరులో యీనాలుగు స్థానంల
* * యిస్తిమి అంమయ సర్వమాన్యంగాను * * * * * వ్రా
చిన ధర్మశాస * * * గోబ్రాహ్మణవధచేసిన పాతక * * *.

(౯)

స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహన శకవర్షంబులు ౧౪౬౨ అగు నేటి శా
సంవత్సర ఫాల్గుణ శు ౫ లు శ్రీమన్మహాధి రాజరాజపరమేశ్వర శ్రీవీరప్రతాప
అచ్యుతదేవ మహారాయలు శ్రీజగతాపి గుత్తిసీమలోని భోగసముద్రం స్వంతమ
* * * తి సముద్రం సర్వమాన్యం అగ్రహారానకు గుత్తిదుర్గంవారి * *
* * * * * *
యిచ్చిన ధర్మశాసనం. * * * *

(౧౦)

స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహన శకవర్షంబులు ౧౪౭౭ అగు నేటి శ్రీ
సంవత్సర కార్తిక శు ౧౨ శ్రీమన్మహారాజాధిరాజ రాజపరమేశ్వర శ్రీవీరప్రతా
శ్రీసదాశివ రాయ మహారాయలు విజయనగరమందు రత్నసింహాసనారూఢులై పృ
సామ్రాజ్యం సేయుచునుండగాను సోమవంశాధీశ్వరులయిన ఆత్రేయగోత్రులయి
పరమధార్మికులైన శ్రీకృష్ణ పదారవింద ధ్యానసేవకులయిన శ్రీమన్మహామండలే
* * లుండు రా * * * జ దేవ మహారాజగారు వేయించిన శి
శాసనం. రాయరాజ్యంములో గల మంగళపంను * * * శేషాద్రివిరా
రాయలు తమపని * * * కందనవో తిమ్మాజకొడుకులు తిమ్మాజు, కోడ్రో
భక్తోత్రీలు సర్వమాన్యంగాను పాలించివిడిచినారు. గుత్తిదుర్గ. * * *.

సంపూర్ణము.

జయంతి-రామయ